విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 17 నవంబరు 2024 8 పేజీలు

నారావారిపల్లెలో నారా రామ్మూర్తినాయుడు మృతితో విషాదఛాయలు నెలకొన్నాయి. మాజీ శాసనసభ్యులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు టాలీవుడ్ నటుడు నారా రోహిత్ తండ్రి నారా రామ్మూర్తి నాయుడు హైదరాబాదు ఎఐజి ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. నారా ఖర్జూర నాయుడు, అమ్మణమ్మల దంపతులకు నారా చంద్రబాబు నాయుడు, నారా రామ్మూర్తి నాయుడు, రాజేశ్వరి, హైమవతి లు సంతానం. వ్యవసాయ కుటుంబానికి చెందిన నారా రామ్మూర్తి నాయుడు తండ్రికి తోడుగా వ్యవసాయ పనులు చేసేవాడు. ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన తర్వాత నాటకాల పై ఆసక్తితో స్నేహితులతో కలిసి తిరుపతిలో కళా పరిషత్ ఏర్పాటు చేసి నాటకాలు వేసేవాడు. తర్వాత కాంట్రాక్టు పనులు ప్రారంభించాడు. ఆ తర్వాత అన్న నారా చంద్రబాబు నాయుడుకు రాజకీయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ వచ్చారు.

నారా రామ్మూర్తి నాయుడు మృతి

స్వగ్రామం నారావారి పల్లిలో జరగనున్న అంత్యక్రియలు
నారావారిపల్లెలో విషాదఛాయలు

వార్త మెయిన్‌లో

ఆ జాతీయ రహదారి ప్రయాణమంటే

నరకమే

- వార్త 8వ పేజీలో

రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాన్ని

పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికా రులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమా వేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం అమలు పై సంబంధితశాఖలఅధికారులతోసమీక్షనిర్వహించారు.

2

- పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు చొప్పున రుణం మంజూరు చేయాలి
- నవంబర్ 18న గ్రామ సచివాలయాల వద్ద ఆందోళన
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

కూటమి ప్రభుత్వం హామీలను...

వెంటనే నెరవేర్చాలి

విశాలాంధ్ర - గూడూరు : ప్రస్తుత కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆ ఇళ్ళ నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు.

వార్త 2వ పేజీలో

నారావారిపల్లెలో విషాదఛాయలు

విశాలాంధ్ర - తిరుపతి : నారావారి పల్లి, చంద్రగిరి మండలం, తిరుపతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు (72) నేడు హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన క్రమంలో వారి పార్థివ దేహం అంత్యక్రియలు ఆదివారం నారా వారిపల్లి నందు జరగనున్న నేపథ్యంలో

2

వెంటనే నెరవేర్చాలి

(మొదటి పేజీ తరువాయి) శనివారం గూడూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా అధ్య క్షతన వహించారు. ఈ కౌన్సిల్ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని లేకుంటే గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య తేడా ఏమీ కనిపించడం లేదని ఆయన పేర్కొ న్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంటు ఇసుక ఇనుము ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఫ్రీ ఇసుక విధానం సక్రమంగా అమలు జరపాలని, అందరికీ ఇసుక అందుబాటులో ఉండే విధంగా కఠినంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి గ్రామీణ పేదలకు మూడు సెంట్లు, పట్టణ పేదలకు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించాలని తెలిపారు. అవసరమైన రోడ్లు, విద్యుత్తు త్రాగునీరు, డ్రైనేజీ , నీటిపారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వీటి ని సాధించేందుకు సిపిఐ పెద్ద ఎత్తున లబ్ధిదారులను గుర్తించి పోరాటానికి సిద్ధం చేయాలన్నారు. అలాగే టిడ్కో ఇండ్ల లబ్ధిదారులను గుర్తించి ఇళ్లను కూడా పూర్తి చేసి సత్వరమే ప్రతి లబ్ధిదారునికి ఇల్లు అందేలా చూడాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడానికి ఓ పక్క చంద్రబాబు కాదంటూనే మరోపక్క వాళ్ళ ఎంపీ కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కనుక కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తే దానికి అనుకూలంగా ఉండాల్సిందేనని అన్నారు. ఈ విషయంపై చంద్రబాబు మోడీని నిలదీసే పరిస్థితిలో లేడని ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పాలసీ మొత్తం వట్టి అబద్ధాలేనని ఒకటో రెండో పథకాలు అమలు చేస్తూ నేను అన్ని చేస్తున్నాను అని గొప్పలు చెప్పుకుంటున్నాడని అన్నారు. గత ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేది కానీ నేడు రైతులకు ఎలాంటి భరోసా లేకుండా పోతున్నదని అన్నారు. ఎన్నికలకు ముందు బాదుడే బాదుడు అన్న చంద్రబాబు ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపుతూ ఉన్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో బాహాబాయిగా కొట్టుకోవడానికి బిజెపి ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుందని అన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడబోతుందని ఆయన అన్నారు. అదేవిధంగా సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను డిసెంబర్ 25 నుండి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకోబోతున్నామని మన జిల్లాలో కూడా అనేక ప్రజల ప్రజలపై కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. మన పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలను జరిపే క్రమంలో ప్రజల్ని మరింత చైతన్య పరిచే పద్ధతులలో మన ఉద్యమాలు కొనసాగాలని ఆయన సూచించారు. అలాగే నవంబర్ 18న ప్రతి నియోజకవర్గంలోనీ అన్ని సచివాలయాలలో పేదలను సమీకరించి ఇళ్ల స్థలాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు. అలాగే రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా నవంబర్ 26వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే రైతు ఆందోళనలో గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులను పెద్ద సంఖ్యలో కదిలించాలని అందుకు అన్ని ప్రజా సంఘాలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ , గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి, సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా,ఏ. ఐ.టి.యు.సి నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబెటి చంద్రయ్య, నారాయణ , రమేష్, శేషయ్య, సీతా భాస్కర్, వెంకటయ్య, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, యాకోబు, అంకయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విషాదఛాయలు

(మొదటి పేజీ తరువాయి) సిఎం చంద్ర బాబు నాయుడు, విద్యా మరియు ఐటి శాఖామాత్యులు నారాలోకేష్ వారి కుటుంబ సభ్యులు హాజరు కాను న్నారు. రామ్మూర్తి నాయుడు 1994-1999 మధ్య చంద్రగిరి ఎమ్మెల్యేగా తమ సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్. ఎస్పి సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. మౌర్య,పలువురుజిల్లాఅధికారులుఏర్పాట్లనునేటిశనివారంమధ్యాహ్నంపరిశీలించారు

రామ్మూర్తి నాయుడు మృతికి

సిపిఐ నేత రామానాయుడు సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి : చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ .రామానా యుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా ఆయన మృతి ఎంత బాధాకరమని వ్యాఖ్యానించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా 1994 నుంచి 1999 వరకు రామ్మూర్తి నాయుడు పనిచేసిన కాలంలో తాను తిరుపతి గ్రామీణ మండలం చెర్లపల్లి సర్పంచ్ గా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చెర్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతో ఉదారంగా నిధులు కేటాయించారని తెలిపారు. చెర్లపల్లి సర్పంచ్ గా రామ్మూర్తినాయుడుని ఎప్పుడు కలిసినహనా ఎంతో ఆప్యాయంగా పలకరించే వారిని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఇతరధికంగా సహకారం అందించారని వివరించారు. గ్రామ సమస్యలపై ఎప్పుడు కలిసినా ఎంతో ఆప్యాయంగా పలకరించి, సమస్యలను విని అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు ఇచ్చే వారని తెలిపారు. తన పట్ల ఎల్లప్పుడూ ఎంతో ప్రేమగా ఉండే వారిని గుర్తు చేసుకున్నారు. మా పార్టీలు వేరేనప్పటికీ తనను ఒక సోదరునిగా భావించి, అభివృద్ధి విషయంలో ఎంతో తోడ్పాటు అందించారని వివరించారు. తాను సిపిఐ కి చెందిన వ్యక్తి అయినప్పటికీ, తాను అలా చూడడం లేదని చెబుతూ ఒక సోదరునిగా చూస్తున్నాను అని చెప్పేవారని పేర్కొన్నారు. అలాంటి రామ్మూర్తి నాయుడు మరణం వ్యక్తిగతంగా తనకే కాక, సాధారణ ప్రజలకు సైతం ఎంతో లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

పకడ్బందీగా నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి) ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ లో భాగంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్య క్రమాన్ని డిఈఓ, ఐసిడిఎస్ పిడి ల సమన్వయంతో డిఎం అండ్ హెచ్ఓ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎంఈఓ లు,సిడిపిఓ లు, మెడికల్ అధికారుల ద్వారా 0-6 మరియు 7-18 సం.ల మధ్య పిల్లలకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమ నిర్వహణ లో 0-6 సం.ల మధ్య పిల్లలకు సంబంధించి ఐ సి డి ఎస్ పి డి, 07-18 సం.లమధ్య పిల్లలకు సంబంధించి డిఈఓ బాధ్యత తీసుకోవాలన్నారు. చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ లో భాగంగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు వైద్య సేవల కోసం డి ఎం అండ్ హెచ్ ఓ కు సిఫారసు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి,ఏఎన్ఎం, ఆశా మరియు అంగన్వాడి కేంద్రం నందు ఈ నెల 16 నుండి 5 నెలల నుంచి 5 సంవత్సరాల పిల్లలకు నాలుగు రకాల లోపాల పై ప్రతి శనివారం ఉ. 9 గంటల నుండి 12 గంటల వరకు స్క్రీనింగ్ చేస్తారన్నారు. నాలుగు రకాల లోపాల లో మొదటిది పుట్టుక తో లోపం, న్యూరల్ లోపం, డౌన్ సిండ్రోమ్, గ్రహణ మొర్రి, నడుము భాగం అభివృద్ధి లోపం, సంక్రమణ కంటిపోర, పుట్టుకతో వచ్చే చెవుడు, సంక్రమణ గుండె జబ్బులు, రెండవది డెఫిషియన్సీ లోపాలు రక్తహీనత, విటమిన్ ఏ లోపం, విటమిన్ డి లోపం, తీవ్ర పోషకాహార లోపం, అయోడిన్ లోపం గాయిటర్, పిల్లల్లో వచ్చే వ్యాధులు చర్మ వ్యాధులు గజ్జి తామర, చెవి వ్యాధులు, రుమాటిక్ గుండె వ్యాధి, రియాక్టివ్ ఎయిర్ వే వ్యాధి, పిప్పి పళ్ళు, మూర్ఛ వ్యాధి మరియు నాలుగవది పెరుగుటలో లోపాలు మరియు డిజేబులిటీ వ్యాధులు దృష్టి సమస్యలు, వినికిడి సమస్యలు ,నాడీ సంబంధమైన చలన సమస్యలు,చలన సామర్థ్యంగా ఆలస్యం, మేధోపరమైన అసమానత, మాటలు నేర్చుకోలేక పోవడం, ఆటిజం,అభ్యసన సమస్యలు, సావధాన లోపం, అతి చురుకు తనం వలన కలిగే సమస్యలు, తలసీమియా వంటి వాటి పై స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.స్క్రీనింగ్ నందు లోపాలు ఉన్న పిల్లలను వైద్యాధికారికీ సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. సదరు డాక్టర్లు,ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంకు వచ్చినప్పుడు ఆ పిల్లలను పరీక్షించి చికిత్స చేస్తారని, చికిత్సకు వీలు కాని పిల్లలను ప్రతి మండలంలో ఉన్న భవిత స్కూలుకు రెఫర్ చేస్తారన్నారు.అక్కడ వీలుకాని పిల్లలకు జిల్లా ఆసుపత్రి నందు డిఈఐసి సెంటర్ నందు వివిధ విభాగాల స్పెషలైజేషన్ డాక్టర్స్ వద్దకు పంపి చికిత్స చేస్తారన్నారు.అలాగే ఎముకలకు సంబంధించి, గ్రహణ మొర్రిలకు బర్డ్ హాస్పిటల్ తిరుపతి నందు ఉచితంగా సర్జరీ చేస్తారని, కంజునెంటల్ హార్ట్ పిల్లలకు పద్మావతి ఆసుపత్రి తిరుపతి నుండి ఉచితంగా సర్జరీ చేస్తారన్నారు. అరవింద్ ఐ హాస్పిటల్ తిరుపతి నందు కంటికి సంబంధించిన వాటికి ఉచిత చికిత్స చేస్తారన్నారు. అలాగే 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు ఉన్న వారికి ఈ బృందం వారు స్కూలు నందు గురు, శనివారాలలో మ .2 గంటల నుంచి సా. 5 వరకు స్క్రీనింగ్ చేసి అక్కడే చికిత్స అయ్యే వారికి చికిత్స చేసి రెఫర్ కాబడిన వారికి వారి ఆరోగ్య రికార్డులో నమోదు చేసి పెద్ద హాస్పిటల్స్ కి రిఫర్ చేస్తారన్నారు. లైన్ డిపార్ట్మెంట్స్ అయిన ఎడ్యుకేషన్, మున్సిపల్ కమిషనర్లు, ఐసిడిఎస్ మొదలగు వారి సహకారంతో చిన్నప్పుడే పిల్లలకు ఉన్న ఆరోగ్య సమస్యలు కనుగొని చికిత్స చేయించినట్లయితే ఆరోగ్యంగా తయారవుతారని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం చేద్దామని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు, స్కూల్ టీచర్లు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ డి ఎం అండ్ హెచ్ ఓ హనుమంత్ రావు,జెడ్ పి సి ఈ ఓ రవి కుమార్, ఐ సి డి ఎస్ పిడి హైమావతి, డి ఈ ఓ వరలక్ష్మి, సమగ్ర శిక్షా ఏపిసి వెంకటరమణా రెడ్డి, డిసిహెచ్ ఎస్ ప్రభావతీ, బి సి, ఎస్ సి, ఎస్ టి సంక్షేమ అధికారులు రబ్బానీ బాషా,రాజ్యలక్ష్మి, మూర్తి లు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, ఎం హెచ్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీసిఈ ఐఈఈఈ - ఎస్.పి.ఎస్ సొసైటీకి ఎమర్జింగ్ చాప్టర్ అవార్డు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక కరకంబాడి మార్గంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం మరియు ఐఈఈఈ సంయుక్త పర్యవేక్షణలో పలు సాంకేతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఐఈఈఈ - ఎస్.పి.ఎస్ చాప్టర్ కు హైదరాబాద్లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్జా తీయ కాంక్లేవ్ 20 24 లో ఎమర్జింగ్ స్టూడెంట్ చాప్టర్ అవార్డును బహూకరించారు. ఈ సదస్సులో భాగంగా జరిగిన అవార్డులలో ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం తృతీయ సంవ త్సరం చదువుతున్న శ్రీకర్ కు ఉత్తమ స్టూడెంట్ వాలంటీర్ అవార్డు సొంతం చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడు తూ ఈ అవార్డును గెలుపొందడం కళాశాలకు ఎంతో గర్వంగా ఉందని కొనియాడారు. ఈ అభినందన కార్యక్రమంలో డీన్ డాక్టర్ఆజాద్ , ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, స్టూడెంట్ విభాగ ఇంచార్జ్ షేక్ అల్లాబకాష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యే కంగా అభినందించారు. ఈ చాప్టర్ ద్వారా విద్యార్థులు మరిన్ని వినూతన కార్యక్రమాలను రూపొందించి జాతీయస్థాయిలో రాణించా లని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు.

సోమల కళాశాలలో జాతీయ పత్రికా దినోత్సవం

విశాలాంధ్ర - సోమల : సోమల స్థానిక శ్రీ కొల్లా వెంకట్రామానాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి గంగాధర్ నాయుడు మాట్లాడుతూ భారతదే శంలో జాతీయ పత్రిక దినోత్సవం 1966 నవంబర్ 16 నుంచి జరుపుకుంటున్నామని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేది పత్రిక అని, నిర్భయంగా, నిజాయితీగా, వాస్తవాలను ప్రభుత్వానికి నివేదించ డంలో విలేకరులు ముందుంటారని విద్యార్థిని విద్యార్థులకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జి గౌతమ్ మాట్లాడుతూ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్రిక విలేకరులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ వాస్తవాలను వెలికితీయడంలో వీరిది ముఖ్యమైన పాత్ర అని తెలియ జేశారు. జంతు శాస్త్ర అధ్యాప కులు . శివయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలకు వారి కర్తవ్యాన్ని గుర్తు చేయడంలో పత్రికలు ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలియజేశారు. చరిత్ర అధ్యాపకులు . చింత మాను రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రోద్యమ కాలంలో పత్రికల ప్రముఖ పాత్ర వహించాయని భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించాయని తెలియజేశారు. జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని సోమల పత్రిక విలేకరు లైన జగన్ , నాగరాజు, కృష్ణమూర్తి, ప్రసాద్ లను ఘనంగా సత్కరిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టిటిడి 2,3 సత్రాలను పరిశీలించిన భానుప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం గోవింద రాజుల2,3, సత్రలు పరిశీలన చేసిన తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మకర్త మండల సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి, మరియు బిజెపి బృందం.ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సత్రలు కు మరమ్మత్తులు పేరుతో 2016 సం .లో 10,కోట్ల రూపాయల ఖర్చ చేశారన్నారు. ఈ సత్రములకు కాలపరిమితి ముగిసినది అని గత ధర్మకర్త మండల అధ్యక్షులు, అధికారులు రాజకీయ కోణంలో 500 కోట్ల రూపాయలతో కమీషన్లు కు 10,నుంచి 15 % కక్కుర్తి పడి వాళ్లు కు కావలసిన కాంట్రాక్టర్ల కి ఇచ్చినారు, ఈ అవినీతిపైన అక్రమాల పైన ఈనెల 18వ తేదీన జరగనున్న టిటిడి ధర్మకర్త మండలి సమావేశంలో చర్చించి , అలాగే గత ధర్మకర్త మండలి తీసుకున్న అనాలోచితమైన నిర్ణయాలు పై చర్యలు తీసుకోవడానికి ధర్మకర్త మండల సభ్యుల తో ఒక కమిటీ వేసి తగిన చర్యలు తీసుకొని భక్తులకు తెలపతమని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార పతినిధి సామంచి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్, బిజెపి తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కమార్, బిజెపి జల్లా ప్రధాన కార్యదర్శి టి డి వర ప్రసాద్, బిజెపి నాయకులు, సుబ్బు యాదవ్, జీవన్ రాయల్, దయా,తేజు, అయ్యప్ప, కిట్టు రాయల్, తదితరలు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

- ఎస్సై వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-వెదురుకుప్పం: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరం అని ఎస్సై వెంకటసుబ్బయ్య అన్నారు. శనివారం చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్,మైనర్ డ్రైవింగ్, ఫోక్సో తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అసాంఘిక కార్యక్రమాల వల్ల కలిగే అనర్థాలు, నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, పోలీస్ సిబ్బంది వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మళ్లీ పూర్వవైభవం

- తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ పూర్వవైభవం సాధ్యమని తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగు రవం బాబు ధీమా వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాక శ్రీకాళహస్తిలో మళ్లీ కాంగ్రెస్ జెండాను ఎగురవేయడానికి గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అలంకరించి వివిధ పార్టీలోకి వెళ్లిన వారు అక్కడ ఆధరణ లేక మళ్లీ ఇటువైపు చూసే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇం దుకు దేశంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశ నలమూలలా కాంగ్రెస్ బలపడుతుం డడమే కారణంగా చెప్పారు. ఎన్డీయో కూటమికి ముచ్చెమటలు పట్టిస్తూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాహుల్ గాంధీ దూసుకుపోతూ వివిధ రాష్ట్రాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతోందని ఆరోపించారు. నాడు వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఎన్నో చారిత్రక పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలతో మహానేతగా మారిన విషయాన్ని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుని ఓటమి చెందినా వారిలో ఇంకా కనువిప్పు కలుగలేదన్నారు. ఇక కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజా సంక్షేమానికి వ్యతిరేకంగా ఉన్నా యని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రత్యామ్నాయంగా ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తూ ఇంది రమ్మ రాజ్యం మళ్లీ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమ న్వయ కర్త తలపా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో నాటి కాంగ్రెస్ వైభవం మళ్లీ తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా సూచనలతో పార్టీ పూర్వ వైభవానికి కంకణబద్ధులై గ్రామస్థాయి నుంచి బలోపేతానికి పనిచేస్తున్నట్లు చెప్పారు. తమ పర్యటనలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ స్పందన రాబోయే రోజుల్లో నాడు కేంద్రంలో ఇందిరమ్మ పాలన నేడు రాష్ట్రంలో షర్మిలా ద్వారా వస్తుందనే ఆశతో ఎదురు చూస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకుతోట రాహుల్, లోకేష్ రెడ్డి, ధనకుమార్, నవీన్, కరీముల్లా, గుణ, బాలు, నాగార్జున, చిరంజీవులు, తిరుపాల్ రెడ్డి, చలపతి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే బి.ముని శ్యామ్ (17) అనే విద్యార్థి అదృశ్యమైనట్లు రెండవ పట్టణ సీఐ వెంకటే శులు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పట్టణం సాలిపేటకు చెందిన బి.మునిరాజా కుమారుడు మునిశ్యామ్ పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతు న్నాడు. ఇతడు శుక్రవారం కళాశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాడు. కొంతసేపు తరువాత పుస్తకం తెచ్చుకోవాలని ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఆ తరువాత ఆ బాలుడు ఇంటికి రాలేదు. ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో... తాను ఇంటి నుంచి వెళ్లి పోతున్నానని... తనను వెతక వద్దని... ఛార్జీల కోసం రూ.500 తీసుకెళ్తునానంటూ ఒక చీటి రాసి పెట్టినట్లు సీఐ వెంకటేశులు తెలిపారు. ఇతని వద్ద ఉన్న ఫోన్ పని చేస్తోందని... ఫోన్ చేస్తే వస్తానని చెబుతున్నాడన్నారు. బాలుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశులు తెలిపారు. మునిశ్యామ్ ఆచూకీ తెలిసిన వారు 9440900008 లేదా 9154141887 లేదా 885110729 ఫోన్ నంబరుకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరుకున్నారు.

శ్రీకాళహస్తి అల్లుడు నారా రామ్మూర్తినాయుడుకి శ్రద్ధాంజలి

- ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి అల్లుడు నారా రామ్మూర్తినాయుడు మృతి పట్ల ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు శ్రద్ధాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి 1978 నుంచి శ్రీకాళహస్తి తో అనుబంధం ఏర్పడింది. అప్పటి శ్రీకాళహస్తి శాసనసభ్యులు ఉన్నం సుబ్రహ్మణ్యం నాయుడు వారికి అత్యంత సన్నిహితులు. 1978 సంవత్సరం ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు వర్గం తరఫున శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుని నారా చంద్రబాబు నాయుడు విద్యార్థి సంఘం ఎన్నికల్లో నిలబెట్టారు. రామ్మూర్తి నాయుడు కి 1982లో శ్రీకాళహస్తి సమీపాన కోబాకు గ్రామం నందు పల్లెంటి సంజీవ నాయుడు కుమార్తె నారా ఇందిరాతో, అదే కుటుంబంలో శ్రీకాళహస్తిలోని ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు కి 1982 లోనే నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పై రెండు వివాహాలు జరిపించారు. అలా వారితో శ్రీకాళహస్తికి ఏర్పడినటువంటి అనుబంధం శ్రీకాళహస్తిని తన సొంత నియోజకవర్గంగా భావించి అత్యంత సన్నిహితులైన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి వారి కుటుంబానికి 1989 నుంచి 2024 వరకు 8 సార్లు వరుసగా తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చి వారి గెలుపుకు నారావారి కుటుంబం తన కుటుంబంగా భావించి నారా చంద్రబాబు నాయుడు శ్రమించేవారు. నారా రామ్మూర్తి నాయుడు మరణం తెలిసిన వెంటనే స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్‌కి వెళ్లి నారా ఇందిరా, నారా రోహిత్ ను కలిసి రామ్మూర్తి నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తనకు ఎంతో సన్నిహితులైన నారా రామ్మూర్తి నాయుడు మరణం తనను ఎంతో బాధించిందని, వారి ఆత్మకు శాంతి కలగాలని ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూర్ మల్లికార్జున నాయుడు శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారిని ప్రార్థించి శ్రద్ధాంజలి ఘటించారు.

జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలి

- డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర - పుంగనూరు: జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై జర్నలిస్టులు తాసిల్దారులకు వినతి పత్రం ఇవ్వాలని రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునివ్వడంతో జిల్లా ఏపీయూడబ్ల్యూజే వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు లోకనాథం ఆదేశాల మేరకు జిల్లా ఏపీయూడబ్ల్యూజే వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కోశాధికారి జివాలిఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని జర్నలిస్టులు శనివారం రోజున తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జివాలి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జీతభత్యాలు లేకుండా ఎన్నో ఏళ్లుగా సమాజమే ముఖ్యంగా భావించి ప్రజాసేవే లక్ష్యంగా ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా జర్నలిస్టులు పనిచేస్తూ ఎప్పటికప్పుడు వార్త సమాచారం అధికారులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతున్నది అన్నారు కానీ జర్నలిస్టుల సమస్యలు మాత్రం ఏ ఒక్క ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉండడానికి కనీస ఇల్లు కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు అంతేగాక కొంత మంది రాజకీయ పార్టీ నేతలు జర్నలిస్టులపై వ్యక్తిగత దాడులు చేస్తూ ఇబ్బంది పెట్టడం జరుగుతున్నది అన్నారు దీనివలన ఎంతోమంది జర్నలిస్టులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు ఎన్ని ఇబ్బందులు పడిన రాష్ట్ర అభివృద్ధి కోసమే జర్నలిస్టులు పనిచేస్తు న్నారన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కుటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్క ఇల్లు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అంతే కాకుండా జర్నలిస్టుల పరిరక్షణ కొరకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని అలాగే జర్నలిస్ట్ బీమా సౌకర్యం ప్రతి ఒక్క జర్నలిస్టుకి కల్పించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్ర మంలో జర్నలిస్టులు గిరి శేఖర్ ఏబీఎన్ మురలి భాను ప్రకాష్ లోకేష్ కుమార్ రెడ్డప్ప కార్తీక్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శాస్త్రీయ సలహాలు ఇవ్వాలి

-వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నాగమణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల మూలాల్ని అర్థం చేసుకుని శాస్త్రీయంగా సలహాలు ఇవ్వా లని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నాగమణి అన్నారు. శ్రీకాళహస్తి డివిజనులో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ సిబ్బంది శిక్షణలో శనివారం ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లా డుతూ... విత్తనశుద్ధితో తొలిదశలో చీడలను అదుపు చేయవచ్చ న్నారు. సేంద్రీయ ఎరువులని విరివిగా వాడకం వలన భూమి ఆరోగ్యం మెరుగుపడి పంట బాగా వస్తుందన్నారు. వరి పొలాలకు అధికంగా కాంప్లెక్స్ ఎరువులని వాడటం వలన భూములు చౌడుబారి అనేక సూక్ష్మపోషక లోపాలు కనిపిస్తాయని తెలిపారు. సక్రమ నీటి యాజ మాన్యం ద్వారా చీడల బెడద తగ్గి పంట నాణ్య ంగా వస్తుంద న్నారు. జిల్లా వనరుల కేంద్రం ఏవో వేణుగోపాలరావు వరిలో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. తొట్టంబేడు మండలంలోని రేణుక బయోఫామ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్రనాథ్ రెడ్డి సహజ వనరులైన నేల, నీరు, వాతావరణం కాలుష్యంపై శిక్షణ ఇచ్చారు. సహజ వనరుల సంరక్షణకు సేంద్రి య ఎరువుల వినియోగం జీవవైద్యం పెంపు, డ్రోన్ ల వినియోగం గురించి వివరించారు. రాస్ కేవికే శాస్త్రవేత్త డాక్టర్ దివ్య వేరు శెనగలో చేపట్టవలసిన యాజమాన్యం గురించి వివరిం చారు. కార్యక్రమం చివర్లో సిబ్బందికి పరీక్ష నిర్వహించి విజేతలకి బహు మతులు జిల్లా వనరుల కేంద్రం కో-ఆర్డినేటర్ భాస్కరయ్య అందజే చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏడీఏ రమేష్ రెడ్డి, వ్యవ సాయ అధికారులు సూర్యప్రకాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి ప్రకటన పట్ల హర్షం

-తాళ్ళూరు శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర - వెంకటగిరి : రాష్ట్ర శాసనసభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులపై నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేస్తామని ప్రక టించడం పట్ల ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ తాళ్ళూరు శ్రీనివాసులు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.ఇటీవల తాను ఉండవల్లిలోని మంత్రి నివాసంలో కలిసి గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ హక్కులను సాధించుకోవడానికి, వేతన సవరణ అమలు చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్ధ రణకోసం చేసిన పోరాటాల ఫలితంగా నాటి ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్యాఫ్టో చైర్మన్గా ఉన్న తనతోపాటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్రమ కేసులు నమోదు చేసిందని,ఈ అక్రమ కేసులు వల్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ పెడుతున్నారని,విదేశాల్లోని పిల్లలు వద్దకు వెళ్ళడానికి పాస్పోర్టులు,వీసాలు మంజూరు కావ డం లేదని వివరించడం జరిగిందని తెలిపారు.వెంటనే స్పందిం చిన మంత్రివర్యులు ఈ అక్రమ కేసులు అన్నింటిని వీలయినంత త్వరగా ఎత్తివేస్తామని ఆనాడు ఇచ్చిన హామీ మేరకు నేడు ప్రకటన చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు ఏర్పాటు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం చైర్మన్ చాంబర్లో టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో మైనార్టీ టిడిపి నాయకులు శనివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ప్రోటోకాల్ పాటించకుండా చైర్మన్ చాంబర్లో స్థానిక వైసిపి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చిత్రపటాలు మాత్రమే ఏర్పాటు చేసి ఉండడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి గురజాల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేశామ న్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మా కూటం ప్రభుత్వం పని చేస్తుందన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నేరుగా వారి ఖాతాలు కే అమలు చేయడం జరుగుతుందన్నారు పట్టణంలో వార్డుల అభివృద్ధికి నిధులు విడుదల చేయడం జరిగిం దని తద్వారా వార్డులలో మౌలిక వసతుల కల్పన జరుగుతుం దన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఏటా ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆర్టీసీ బస్సులలో రాష్ట్రంలో ఉన్న మహిళలు ఉచిత ప్రయాణం చేయడానికి కూడా అనేక ఏర్పాట్లు చేస్తున్నా రన్నారు. మైనార్టీ సంక్షేమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కుటుంబ ప్రభుత్వాన్ని దక్కు తుందన్నారు. ఇలా అన్ని కార్యక్రమాలు చేపడుతుంటే మా నాయ కుల చిత్రపటాలు మాత్రం వైసిపి నేతలు కక్షపూరితంగా చైర్మన్ చాంబర్ నుండి తొలగించడం జరిగిందన్నారు మేము ఏర్పాటు చేసిన చిత్రపటాలు తొలగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సద్దాం హుస్సేన్ నౌషాద్ బాషా అన్ను తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

- శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: డిసెంబర్ 14వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని, ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ, ఏపీ హైకోర్టు వారి ఆదేశాల మేరకు డిసెంబర్ 14వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, కక్షిదారులు, అన్ని శాఖల అధికారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ కోర్ట్ ఆవరణలో జరిగిన సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో రాబోయే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు, కేసులు సామరస్యంగా పరిష్కరించుకొని, రాజీచేసుకునే వేదిక అని తెలిపారు. ఈ చట్టం ప్రకారం లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు (నిర్ణయం) సివిల్ కోర్ట్ యొక్క డిక్రీగా పరిగణించబడుతుందని, ఇది అంతిమమైనదని, అన్ని పక్షాలకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. అటువంటి అవార్డుల పై ఎలాంటి అప్పీలు ఏ న్యాయస్థానము ముందు ఉండదని, కావున ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ లాయర్లు, పానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామాల అభివృద్ధికి పంచాయతీ ప్రణాళిక రూపొందించాలని ఎంపీడీవో త్రివిక్రమ్ రావు కోరారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ త్రివిక్రమ్ రావు ఆధ్వర్యంలో శనివారం పంచాయతీల అభివృద్ధి, ప్రణాళికలు 2025-26 సంబంధించి సర్పంచులు, ఎంపిటిసిలు, వి.ఓ.ఏ.లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజులు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రణాళికా బద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే నిధులను సక్రమంగా వినియోగించుకునేలా ముందస్తు కార్యచరణ ప్రణాళిక తప్పనిసరి ఉపాధి హామీ నిధులు, ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల అభివృద్ధి ఉపయోగపడే విధంగా ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో, తహసీల్దార్‌కు సన్మానం



విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన సైబర్ నేరాలు, చట్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంపై కార్వేటినగరం మండల అభివృద్ధి అధికారి టి.చంద్రమౌళి, మండల తహసిల్దార్ కె.నాగరాజు లను క్రైమ్ బ్రాంచ్ వేణుగోపాల్, సి.హనుమంతప్ప, కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమారులు స్థాలుల కప్పి ఘనంగా సన్మానించారు.

ఆధార్‌కోసం అష్ట కష్టాలు.. అపార్ పరిస్థితి అంతే

ఆధార్ కేంద్రం వద్ద పడి కాపుల కాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర-పుత్తూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ ఐడి నమోదుకు విద్యార్థులు తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. నూతన విద్యా విధానంలో జాతీయస్థాయిలో ప్రతి విద్యార్థికి జీవితకాలం గుర్తింపు సంఖ్యతో ఐడి కార్డు ప్రభుత్వం జారి చేయనుంది. అపార్ అంటే (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఇది 12 అంకెలతో ఐడి కార్డు ఉంటుంది. ఈ నెంబర్ ద్వారా ఆ విద్యార్థి ఏ పాఠశాలలో చదువుతున్నాడని తెలుస్తుంది. ఆ విద్యార్థి మరో పాఠశాలకు బదిలీ అయినా స్కూల్ రికార్డ్‌తో పాటు ఆన్లైన్లో మారుతుంది. ఇంతటి విశిష్టత కలిగిన అపార్ ఐడి కోసం తల్లిదండ్రులు హాస్పిటల్స్ మున్సిపల్ కార్యాలయం లేదా సేవా కేంద్రాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎందుకంటే అపార్ నమోదు చేయాలంటే స్కూల్ రికార్డ్స్ ఆధార్ రికార్డులు ఒకే రకమైన వివరాలు విధిగా ఉండాల్సి ఉంది. ఇక్కడే తల్లిదండ్రులకు చిక్కులు వచ్చిపడ్డాయి. ఆ రెండు రికార్డులు ఎక్కువ మంది విద్యార్థులకు పుట్టిన తేదీ విద్యార్థితో పాటు తల్లిదండ్రుల పేర్లు అక్షర దోషాలు అనేక మందికి ఉన్నాయి. దీంతో తొలుత జనన సర్టిఫికెట్ లో సవరణ కోసం మున్సిపల్ కార్యాలయం లో సర్టిఫికెట్ తీసుకొని నోటరీ సర్టిఫికెట్‌తో ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. తరువాత జనన సర్టిఫికెట్ తీసుకొని మున్సిపల్ కార్యానికి వెళ్లి ఆన్లైన్లో రిక్వెస్ట్ చేసుకుంటే మీ సేవ సేవాకాంద్రానికి వెళ్లి వివరాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. మీ సేవ కేంద్రంలో ఒక సవరణకు 200 రూపాయలు చెల్లించాలన్నారు. ఎన్ని సవరణలు ఉంటే అన్ని 200 చెల్లించాలని, వీటికి రశీదు ఇవ్వరు. పైగా ఒక్కొక్క సవరణకు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లవలసి వస్తోందని వాపోతున్నారు. అయితే మున్సిపల్ అధికారులు చూడనిదే అనుమతి రావడం లేదని, దీంతో రోజులు తరబడి పడిగాపులు కాయాల్సి వస్తుంది. జనన రికార్డు సరి చేసుకున్న తర్వాత ఆధార్ అప్డేట్ వైపు పరుగులు తీయాల్సి వస్తుంది. పుత్తూరు పట్టణంలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఒకే ఒక ప్రైవేట్ ఆధార్ నడిచే ఆధార్ కేంద్రం ఉంది. పైగా రోజుకు 15 ఆధార్ కార్డు మాత్రమే అప్డేట్ చేస్తున్నారు. దీనికోసం తల్లిదండ్రులు తెల్లవారు జామున నాలుగు గంటలకు క్యూలైన్లో నిలబడుకొని టోకెన్ తీసుకోవాల్సి వస్తోంది. ఈ తతంగమంతా పూర్తి కావడానికి కనీసం 15 రోజులు తల్లిదండ్రులు కష్టాలు, డబ్బులు ఖర్చు కావాల్సి వస్తోంది. ఇకనైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని అదనపు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మీసేవ కేంద్రానికి అనుమతి ఇవ్వవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు వృద్ధులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ నూరినేని వారి పల్లె లో వెలసిన గురప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పూజలో భాగంగా మూడవ రోజు శనివారం ఉదయం మహాన్యాస పూర్వ ఏకాదశి రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. తిరుపతి కృష్ణదాస్ బృందం శివగానామృతం ఆలపించారు. సాయంత్రం విశ్వ శాంతికై లక్ష్మీ గణపతి హోమం, సుదర్శన హోమం, మృత్యుంజయ హోమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుజ్జి బాబు నాయుడు, ఉభయదారులు కుమార స్వామి నాయుడు, నరేంద్ర, రమ, మునిరత్నం నాయుడు, బాలాజీ శెట్టి, సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జామాయిల్ సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-సత్యవేడు: జామాయిల్ సాగు, మొక్కల విక్రయాలపై నవంబర్ 22వ తేదీన రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు సత్యవేడు అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అటవీ అభివృద్ధి సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులు అవసరమైన జామాయిల్ మొక్కలను విక్రయించడానికి నిర్ణయించామన్నారు. ఇందుకు సంబంధించి నవంబర్ 22వ తేదీన సాయంత్రం మూడు గంటలకు ఏపీఎఫ్డిసి కార్యాలయంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. నాణ్యమైన జామాయిల్ మొక్కలను రైతులకు విక్రయించా లన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఏపీఎఫ్డిసి నర్సరీ ద్వారా ఉత్పత్తి చేస్తున్న జామాయిల్ మొక్కలను కొనుగోలు చేసి రైతులు సాగు చేసుకుంటే అత్యధిక దిగుబడి ఉంటుందన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి జామాయిల్ సాగు కోసం ఎంత మొక్కలకు అవసరమో తెలియజేస్తే సకాలంలో రైతులకు అందిస్తామన్నారు. ఏ ప్రాంతం వారికైనా జామాయిల్ మొక్కలను ప్రభుత్వం నిర్దేశించిన ధరకు అందించనున్నట్లు ఆయన వివరించారు. అవగాహన సదస్సు ద్వారా రైతుల అవసరాల మేరకు అటవీ అభివృద్ధి సంస్థ నర్సరీలో జామాయిల్ మొక్కలను ఉత్పత్తి చేయడంతో పాటు విక్రయానికి అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన చెప్పారు. జామాయిల్ సాగు చేసే రైతులందరూ ఈనెల 22వ తేదీన నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పని చేయని మంచినీటి బోరు

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారి సమీపంలో వరగలి అడ్డ రోడ్డు వద్ద మంచి నీటి బోరు మరమతు లకు గురై పనిచేయడం లేదని స్థానికులు శని వారం తెలిపారు. మండల పరిధిలో ఉన్న, గూడూరు మునిసిపాలిటీలోకి గత ప్రభుత్వం చేర్చబడింది. ఈ బోరు మరమతులను గూడూరు మునిసిపల్ అధికారులు చేపట్టవలసి ఉంది. పలువురు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా ఈ సమస్య సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని ఆశిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం

సంతాపం తెలియజేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్య కారణంగా మృతి చెందాడు. 1994 లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు ఎనలేని సేవలను అందించారు. నియోజకవర్గ ప్రజలలో ఇప్పటికీ ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆయన మృతి నియోజకవర్గానికి తీరని లోటుగా పులివర్తి నాని తెలిపారు. రామ్మూర్తి నాయుడు మృతికి పులివర్తి కుటుంబం సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి నాయుడుని కార్డియాక్ అటాక్ తో ఈనెల 14వ తేదీన హైదరాబాదులోని ఏఐజి ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆయన గుండెపోటుతో శనివారం 12.45 గంటలకు తుది శ్వాస విడిచారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ బస్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, ఎస్పి సుబ్బరాయుడు, ఆర్డిఓ బి.రామమోహన్, శాఫ్ అధ్యక్షులు రవి నాయుడు, సమీప బంధువులు డాక్టర్ దిలీప్, నారా సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రసీఐ సుబ్బరామిరెడ్డి, పులివర్తి వినీల్ లు నారావారిపల్లి చేరుకుని దహన సంస్కార ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. కాగా నారా రామ్మూర్తి నాయుడు దహన సంస్కారాలను ఆయన తల్లిదండ్రులైన నారా అమ్మణమ్మ, నారా ఖర్జూరనాయుడు సమాధుల పక్కనే నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

మహిళపై అత్యాచార యత్నం కేసులో నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ పరిధిలోని ఆరూరు గ్రామంలో ఓ మహిళపై అగంతకుడు జరిపిన అత్యాచార ప్రయత్నానికి సంబంధించి నమోదైన కేసులో నిందితుడు స్టాలిన్ను(40) శ్రీసిటీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిందితున్ని శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి పైడేశ్వరరావు, సీఐ బీవీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి పైడేశ్వరరావు మాట్లాడుతూ తమిళనాడు చెందిన మహిళ ఆరూరు గ్రామంలో నివసిస్తున్న బంధువుల ఇంటికి ఐదు రోజులు క్రితం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో శ్రీసిటీ లో నడుస్తున్న డైకిన్ కంపెనీలో ఇంటర్వ్యూ కోసం వెళ్లడానికి ఆరూరు రోడ్డుపై నిలబడిందన్నారు. అదే సమయంలో ఆరూరులో తమిళనాడు మహిళ బంధువుల ఇంటి ఎదురుగా నివసిస్తున్న స్టాలిన్ అదే మార్గంలో ద్విచక్ర వాహనంపై వచ్చారు. రోడ్డుపై ఉన్న తమిళనాడు మహిళను చూసి డైకిన్ కంపెనీ వద్దకు తీసుకెళ్తానని చెప్పి వాహనంపై ఎక్కించుకున్నాడు. అయితే వెళ్లాల్సిన మార్గంలో వెళ్లక దారి మళ్లించి మామిడి తోపు వైపు వెళ్లడంతో పాటు మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచార ప్రయత్నానికి పూనుకోవడంతో తప్పించుకుని మహిళ రోడ్డు వైపుకు పరుగులు తీసింది. దీంతో అక్కడ ప్రజలు గమనించి జరిగిన సంఘటనను ఆరా తీశారు. అనంతరం దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో నవంబర్ 11వ తేదీన శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యాయి. కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పరార్లో ఉన్న నిందితుడు స్టాలిన్ను శనివారం ఉదయం ఆరూరు గ్రామాన్ని సమీపంలో అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి పైడేశ్వరరావు వివరించారు. నిందితుని కోర్టులో హాజరపరచగా రిమాండ్ విధించినట్టు సిఐ బివి శ్రీనివాసులు చెప్పారు.

నియోజక వర్గ అభివృద్ధికి సహకరించండి

- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్.

విశాలాంధ్ర-గూడూరు: అసెంబ్లీ సమావేశాలలో భాగంగా విజయవాడకు వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అమరావతి సచివాలయంలో శనివారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని మంత్రు లను కోరడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈయన వెంట గూడూరు నియోజకవర్గ టిడిపి నాయకులు బిల్లు చెంచురామయ్య తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, ఎం.డి. అబ్దుల్ రహీం, ఈసంశెట్టి నటశేఖర్, షేక్ షాహుల్, పట్రంగం వసంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి అనుష తెలిపారు. శనివారం వెంగమాంబ పురం హై స్కూల్లో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచి చట్టాలను తెలుసుకొని అవగాహన చేసుకోవాలని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో చదువులో రాణించి ఉన్నత స్థాయిలో చేరుకోవాలని విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు విద్యా నైపుణ్యాలను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యా చట్టం ట్రాఫిక్ రూల్స్ ఫోక్సో ఆక్ట్ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా అన్ని కేసులు రాజీవ్ చేసుకొని ఎలాంటి వివాదాలు లేకుండా కచ్చిదారులు వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దుగ్గి రాజారావు సుంకర, రాజేష్ అద్దంకి గాంధీ నాయుడు, హెడ్మాస్టర్ రామ్మోహన్ రెడ్డి, ఇతర కోర్టు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం, మహిళ అరెస్టు

విశాలాంధ్ర-కార్వేటినగరం: 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, మహిళను అరెస్టు చేసిన సంఘటన కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్పరిధిలోని పాలసముద్రం మండలం నరసింహ పురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎన్ఫోర్సుమెంట్ సీ.ఐ వై.వీ పవన కుమార్ కథనం మేరకు వివరాలిలా... జిల్లా ప్రొహిబిషన ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం మండలంలో దాడులు నిర్వహించి నరసింహా పురం గ్రామంలో దాడులు నిర్వహించి. విలవనాథం భార్య అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, ఆమెపై కేసునమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్సు మెంట్ సిబ్బంది మునిసుందరం. విజయకుమార్, రాజీవ్, గీత, పలువురు పాల్గొన్నారు.

కోలా ఆనంద్‌కు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ శనివారం విజయవాడలోని తన మిత్రగురువు స్వగృహం నందు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. దానికి ముందుగా చిన్నజీయర్ స్వాముల వారిని ఘనంగా పుష్పాలతో సత్కరించి పండ్లు, ఫలాలతో సన్మానంగా బహుకరిం చారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్‌ని దేశం కోసం, ధర్మం కోసం భారతీయ జనతా పార్టీని, సనాతన ధర్మాన్ని కాపాడాలని, ప్రతిఫలంగా ఉన్నత పదవి యోగం ప్రాప్తించునని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వాముల వారు ఘనంగా కోలా ఆనంద్‌ను ఆశీర్వదించారు.

నేడు కవి సమ్మేళనం

విశాలాంధ్ర-పలమనేరు: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం పది గంటలకు పలమనేరు ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహిసు న్నట్లు గ్రంథాలయాధికారి హేమ కుమార్, పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. స్థానిక కవులు, సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా వారు కోరారు.

శ్రీకాళహస్తి అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే బొజ్జల

ఇప్పటికే వంద కోట్లకుపైగా నిధులు - ముక్కంటికి అనుబంధంగా గుడిమల్లం - దళారుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ మేరకు టీడీపీ అధికారంలోకి వచ్చిన 158 రోజుల్లోనే వంద కోట్ల పెచిలుకు నిధులను తీసుకురావడం జరిగిందని చెప్పారు. ఇందులో రేణిగుంట విద్యుత్ సబ్ స్టేషన్ కోసం రూ.76.89 కోట్లు మంజూరైన విషయం తెలిసిందేనని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆలయ పరిపాలనా భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంకా పలు అభివృద్ధి పనులకు నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన పనులకు సంబంధించి ప్రతి ఆరునెలలకు ఒకసారి శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ పదవిని దుర్వినియోగం చేయకుండా అభివృద్ధే లక్ష్యంగా జవాబుదారితనంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్‌లో మంచి న్యాయం చేశారని కొనియాడారు. తెలుగుగంగ కాలువకు సంబంధించి రూ.879కోట్లు, సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టుకు రూ.66 కోట్లు, శ్రీసిటి, ఐటీకి రూ.19 కోట్లు మంజూరైన విషయం తెలిసిందేనన్నారు. అలాగే రాష్ట్రంలో రహదారుల మరమ్మత్తులకు రూ.786కోట్లను మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధుల్లో మన వాటాను మన ప్రాంతానికి కూడా తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. మన శ్రీకాళహస్తిలో కూడా పలు రోడ్లు గత ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోక గుంతలమయంగా మారాయని తెలిపారు. అలాగే మంచినీటి వసతి వంటి మౌళిక సదుపాయలను అవసరమైన అన్ని ప్రాంతాల్లో కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి అభివృద్ధి, ఇక్కడ నెలకొన్న సమస్యల పరిష్కార విషయమై ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లినట్లు వివరించారు. తద్వారా త్వరలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతాయని తెలిపారు. రాబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఈ సారి కనీవినిఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా దేవస్థానం అధికారులతో చర్చించినట్లు వివరించారు. ఇక గుడిమల్లం ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా గుడిమల్లం ఆలయాన్ని చేర్చడానికి చర్చలు సాగుతున్నట్లు తెలిపారు. గుడిమల్లం నుంచి శ్రీకాళహస్తి ఆలయానికి ఇక్కడి నుంచి తొండమనాడులోని వెంకటేశ్వరస్వామి ఆలయం అక్కడి నుంచి రేణిగుంట ఎయిర్ పోర్టుకు తక్కువ సమయంలో ప్రయాణం చేసేలా కొత్త మార్గాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో దళారులకు అడ్డుకట్ట వేయడానికి బార్ కోడ్ సిస్టంను ఆలయంలో అమలు చేయనున్నట్లు చెప్పారు. స్వామి, అమ్మవార్ల దర్శనంతోపాటు రాహు-కేతు పూజలు చేసుకునే భక్తులకు బార్ కోడ్ స్కానింగ్ కంకణాలను కడుతామని తెలిపారు. ఈ బార్ కోడ్ స్కానింగ్ చేసి దర్శనానికి కంచుగడపల గుండా ఆలయంలోకి ప్రవేశం కల్పించేలా ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. అలాగే ఆలయంలో వివిధ సేవలకు సంబంధించి ఆన్ లైన్ సేవలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి నుంచి ఆలయంలో కొత్త పాలనను చూస్తారని చెప్పారు. పాత్రికేయుల సమావేశంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ఏఈవోలు, ఆలయ ప్రధాన అర్చకులు, టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి జడ్పిటిసి కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,లక్కిమనేని మధుబాబు, రవీంద్రబాబు, బాలాజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్‌లు పరిష్కరించాలి: ఎపియుడబ్ల్యూజే

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జాతీయ పత్రికాదినోత్సవం సందర్భంగా రాష్ట్ర మరియు జిల్లా ఏపీయూడబ్ల్యూజే వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపుమేరకు జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వెదురుకుప్పం మండల పరిషత్ సూపెరిండెంట్ నాగమణి, ఎస్సై వెంకటసుబ్బయ్యకు ఎపియుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు ఆధ్వర్యం లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు మూడు సెంట్లు కేటాయించి ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వమే నిర్మించే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదేవిధంగా గతంలో జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అన్నారు.జర్నలిస్టుల కోసం నూతనంగా రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. జర్నలిస్టులకు వయో పరిమితి ప్రకారం పింఛన్ అందించాలన్నారు. ప్రజాస్వామ్యం లో జర్నలిస్టుల కు కల్పించిన హక్కుల్ని, చట్టాలను పరిరక్షణ చేసి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు రొట్టెలు,పళ్ళు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సినియర్ జర్నలిస్టులు పన్నూరు రవి, పుల్లూరు రఘునాథ రెడ్డి, విజయ కుమార్, వరదారెడ్డి, దేవరాజులు, రాజా, వినోద్, ప్రశాంత్, జయచంద్రా రెడ్డి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇస్కఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్ పిలుపు.

విశాలాంధ్ర-తిరుపతి: ఇస్కఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల మీటింగు పిల్ల పాలెం, వాసుదేవ రెడ్డి లైబ్రరీ మోహో రియల్ హాల్లో సమావేశం జరిగింది. సమావేశమునకు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్ హాజరయ్యారు, ఆయన మాట్లాడుతూ డిసెంబర్ లోపల జిల్లా మహాసభలు జరపాలని, అదేవిధంగా సంఘ సభ్యత్వం చేయాలని, ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాలు ప్రజల మధ్య వైశ్యన్యాలు పెంచి వైరుధ్యాలను సృష్టించి మనుషులను విడదీస్తున్నారని, ఈ మధ్యకాలంలో ప్రపంచంలో చాలా దగ్గర్ల శాంతికి కరువైంది, ఉదాహరణకు: ఉక్రెయిన్, అదేవిధంగా ఈరోజు పాలస్తీనా, మీద ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణహోమం మనం చూస్తూనే ఉన్నాం. ఎందుకు మనదేశంలో కూడా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, ఈ దురాగతాలను పెంచి పోషించడం మానవీయత అనిపించుకోదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు మన దేశంలో, రాష్ట్రంలో కూడా ప్రజల మధ్య, మతాల మధ్య, అంతర కలహాలు సృష్టించి, కులాల మధ్య చిచ్చు పెడుతూ, ఇది ఏమని ప్రశ్నించిన మేధావులను, వామపక్ష వాదులను, జైల్లో పెడుతూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, ప్రజలను మానసికంగా ఆవేదనకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలో స్త్రీల పైన చిన్న పెద్ద తేడా తెలియకుండా మానభంగాలు జరుగుతున్నాయి. దళితుల మీద దాడులు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో ఒకప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయముగా ఉండేది, కానీ ఇప్పుడు అశ్లీ సంస్కృతిని ప్రభుత్వాలు పెంచి పోషిస్తున్నాయి. ప్రభుత్వాలు వీటి పట్ల అప్రమత్తంగా లేకపోతే, సాంస్కృతిక, సహకార, స్నేహ, సంఘం, (ఇస్కఫ్) చూస్తూ ఊరుకునేది లేదని పెద్ద ఎత్తున దేశంలో రాష్ట్రంలో పోరాటాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డి.రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు కర్లపూడి గోవిందస్వామి, కార్యదర్శి చిన్నం కాళయ్య, ఆర్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు సమాజానికి మూల స్తంభాలు

- చిత్తూరు జిల్లా కలెక్టర్ - ఘనంగా నేషనల్ ప్రెస్ డే

విశాలాంధ్ర-చిత్తూరు: పాత్రికేయులు సమాజానికి మూల స్తంభాలని పాత్రికేయ రంగానికి సమాజంలో విలువ ఉందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చేలా పాత్రికేయులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. నేషనల్ ప్రెస్ డే ను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా ఏపీయూడబ్ల్యూజే, చిత్తూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాత్రికేయుల సమస్యలను జిల్లా ఏపీయూడబ్ల్యూజే, చిత్తూరు ప్రెస్ క్లబ్ నాయకులు కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, అక్రిడేషన్లు మంజూరు చేయాలని, జర్నలిస్టులపై దాడుల నివారణకు జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీని పునరుద్ధరించాలని కోరారు. పాత్రికేయుల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరగా, స్పందించిన కలెక్టర్ సిఎంసి ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక తపోవనం సమీపంలోని రాస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులు, బుద్ధిమాంద్య పిల్లలకు. బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లోకనాథన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. జర్నలిస్టులు బాధ్యతగా పనిచేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ సూచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, కాళేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు జయకర్, సురేష్, సీనియర్ పాత్రికేయులు బాలసుందరం, ప్రవీణ సాయి తదితరులు ఉన్నారు.

రామ్మూర్తి నాయుడు మృతికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి సంతాపం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తన సంతాపం వ్యక్తం చేశారు. అందరికీ మంచి చేసే మనస్సున్న వ్యక్తిగా, రాజకీయ రంగంలో అజాత శత్రువుగా రామ్మూర్తి నాయుడు చిరస్థాయిగా నిలిచి పోతారన్నారు. 1994లో చంద్రగిరి ఎమ్మెల్యేగా రామ్మూర్తి నాయుడు అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ పార్టీలకు అతీతంగా అందరికీ మంచి చేశారని, ఆయన ఎక్కడ ఉన్నా హుందా రాజకీయాలు చేశారని చెవిరెడ్డి స్పష్టం చేశారు. రామ్మూర్తి మరణం చంద్రగిరి ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చిత్తూరు కేంద్ర గ్రంథాలయము నందు శుక్రవారం గ్రంథాలయ ఉద్యమకారులకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులతో క్విజ్, బ్యాకెటింగ్ ఇన్ ద బాల్ గేమ్ నిర్వహించారు. తదుపరి అత్యుత్తమ సేవలందించిన గ్రంథాలయ అధికారులు గ్రేడ్ -1 ఎన్.ఎస్.లావణ్య, ద్రాక్షాయణి -3, హరికృష్ణ కి డాక్టర్ రామలక్ష్మమ్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.రామలక్ష్మమ్మ, కార్యదర్శి ఆర్.వి.ఆర్.ఎస్.ఎస్ శర్మ, పిసిఆర్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

దుగరాజ పట్నం పోర్టును వెంటనే ప్రారంభించాలి

విశాలాంధ్ర-గూడూరు: విశాఖపట్నంలా గూడూరు అభివృద్ధి చెందాలంటే దుగరాజపట్నం పోర్టు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర మాజీ మంత్రి, మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. గూడూరు పట్టణం లోని టవర్ క్లాక్ సెంటర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ చింతా మోహన్ మాట్లాడుతూ దుగ్గరాజపట్నం పోర్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నారని తెలిపారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలంటే వందేళ్లు పడుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు పోలవరం, అమరావతి గురుంచే మాట్లాడుతాడు కానీ పోర్టు నిర్మాణం చేపట్టక పోతే నష్టం వస్తుందన్నారు. గూడూరు ప్రాంత ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలకేంద్రం చిల్లకూరు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ సంక్రాంతి శైలజ వైద్య ఖర్చులకోసం, చేడి మాల గ్రామానికి చెందిన రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు 10 వేల రూపాయల నగదును తఫ ప్రతినిధి బాబు ద్వారా శనివారం ఆసుపత్రిలో వారి బంధువులకు అందచేసారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు, వచ్చే నెల 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని రాజీకి లోబడిన కేసులు పరిష్కరించుకుని విజయవంతం చేయాలని పుత్తూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సీ.జానకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పుత్తూరు మూడు కోర్టుల ఆవరణలో డిసెంబర్ నెల 14వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను పరిష్కరించాలని పుత్తూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పోలీస్ అధికారులతో జరిగిన సమావేశములో సూచించారు. రాజీ మార్గములో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనము ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు, దాని పై అప్పీలు ఉండదన్నారు. ఈ సమావేశంలో వెదురుకుప్పం ఎస్ ఐ వెంకటసుబ్బయ్య, ఎస్.ఆర్.పురం ఎస్.ఐ సుమన్, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

విద్యుత్ వాహనాల ద్వారా కాలుష్య నివారణ

విశాలాంధ్ర-పాకాల: విద్యుత్ వాహనాల వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చునని వేము ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ కె.చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. పెట్రోల్, డీజిల్ వాహనాలను విద్యుత్ వాహనాలుగా పరివర్తన చేయడంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం కోసం వేము కళాశాల యాజమాన్యం టక్సల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్‌తో నడుస్తున్న వాహనాలు అధిక కాలుష్యాన్ని కలుగజేస్తాయని దీనివలన పర్యావరణం దెబ్బతింటుందని ఈ సమస్యను పెట్రోల్, డీజిల్ వాహనాలను విద్యుత్ వాహనాలు గా మార్చడం వలన అధిగమించవచ్చునని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని ఆ దిశగా విద్యార్థులకు శిక్షణ, అవగాహన కల్పించడానికి టక్సల్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. డీజిల్, పెట్రోల్ వాహనాలను విద్యుత్ వాహనాలుగా పరివర్తన చేసే విధానంలో విద్యార్థులకు పరిజ్ఞానం కలిగించడం ద్వారా వారిని నైపుణ్యులుగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తామన్నారు. టక్సల్ సంస్థ సీఈవో మోహన్ సత్య రంజన్ మాట్లాడుతూ భారతదేశం పరివర్తన దిశగా వెళుతోందని ఇందులో ఇంజనీరింగ్ విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమన్నారు. బాధ్యతాయుతమైన సాంకేతిక ఎంతో అవసరం ఉందని ప్రతిభావంతులైన విద్యార్థులను వెలికి తీసి వారికి తగిన శిక్షణ ఇచ్చి నూతన శకాన్ని సృష్టించగల సత్తా ఇంజనీరింగ్ విద్యాసంస్థలకు మాత్రమే ఉందని తెలియజేశారు. ఇకపై వేము ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు తమ సంస్థ ద్వారా నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై కోట అడ్డరోడ్డువద్ద శనివారం అతివేగంగా ప్రయాణిస్తున్న కారు రోడ్డు దాటుతున్న లారీ డ్రైవర్ ను ఢీకొట్టి న ప్రమాదం జరిగింది. ప్రమాదం అనంతరం కారు ఆగకుండా వెళ్లి పోయింది. కాకినాడ నగరానికి చెందిన జగన్ మోహన్ రెడ్డి అనే లారీ డ్రైవర్, లారీని ఆపి రహదారి దాటుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. తలకు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరు నగరానికి తరలించారు.

పారిశుద్ధ్య కార్మికుడు మృతికి నివాళి

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న దామవరపు పెంచలయ్య శనివారం ఉదయం అనారోగ్య కారణంగా మరణించారు. పారిశుద్ధ్య కార్మికుడు మరణించిన సమాచారం తెలుసుకున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు చాపల వెంకటేశ్వర్లు,మృతుడి స్వగ్రామమైన బిరుదవాడ చేరుకుని భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన కార్మికుడి కుటుంబానికి, యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. సహజమరణం కింద ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మధు, రమణమ్మ, శ్యామలమ్మ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

నారా రామ్మూర్తినాయుడుకి ఘన నివాళి

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి మాజీ శాసనసభ్యుడు నారా రామూర్తి నాయుడుకి పాకాల మండల టిడిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద రామ్మూర్తి నాయుడు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పాకాల మండల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బూదనం గ్రామంలో వెలగని వీధి దీపాలు

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని బూదనం గ్రామం లో వీదిదీపాలు గత కొద్ది రోజులుగా వెలగడంలేదని గ్రామస్తులు వాపోయారు. పాఠశాల, పంచాయతీ కార్యాలయం మరియు సాయిబాబా ఆలయం కూడలి అంధకారంగా ఉంది. ఇది గ్రామ ప్రధాన రహదారి కావడంతో గ్రామస్తులు చిమ్మ చీకట్లో తిరగవలసి వస్తున్నది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళల అభివృద్ధితోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: మహిళా అభివృద్ధితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా డీఆర్డీఏ పీడీ శోభన్ బాబు అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా డిఆర్డీఏ పీడీ టివిన్ శోభన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ పారిశ్రామికవేత్త, వ్యాపారవేత్తలుగా ఎదగడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, ముద్ర, పీఎం విశ్వకర్మ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్, ఎపియం నాగేశ్వరరావు,సీసీ లు,మండల సమాఖ్య ఇసి సభ్యులు హాజరయ్యారు.

మామిడి రైతులకు పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం పెద్ద పంజాణి మరియు గంగవరం మండల మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మామిడి లో పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్త లు గురించి రైతులకు చాలా విపులంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీ మధుసూదన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా దత్తా రెడ్డి తెలియ తెలియజేశారు పూత నిలబడటానికి అర్కా మాంగో స్పెషల్ అనేది ఐ హెచ్ ఆర్ బెంగళూరు వారిచే కొత్తగా కనుగొనబడిన పోషకం ని ఒక లీటర్ నీటిలో 8 గ్రా ములు కలిపి పిచికారీ చేయాలి పూత మొదలవటానికి డిసెంబర్ 2వ వారం 13.0.45(మల్టీకే) 8 గ్రాములు మరియు బోరాన్ 2 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి తద్వారా పూత బాగా తయారవుతుంది పురుగుమందు లు పిచికారీ చేసినపుడు మొక్క యొక్క కాండం నుండి చిగురు వరకు తడిచేలా పిచికారీ చేయవలెను. పురుగుమందులను వాడేటప్పుడు ఒకేరకం మందును మరల మరల వాడకుండా మార్చుకుంటూ పిచికారీ చేయవలెనుపూత సమయం లో నీటి తడులు ఇవ్వకూడదు పూత పూర్తిగ విచ్చుకున్న తరువాత క్రిమి సంహారక మందులు పిచికారి చేయకూడదు దీని వల్ల పరాగసంపర్కం చేసేటువంటి ఈగలు చనిపోతాయని వారు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని మెకానికల్ గ్రౌండ్ వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండో తరగతి విద్యార్థి దుర్మరణం చెందాడు. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థి ని ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న నిరూప్ అనే విద్యార్థి పాఠశాలకు వెళ్తుండగా ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో ఆ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. చిత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముని రత్నం రెడ్డిని సన్మానించిన శివ యాదవ్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుచానూరుకు చెందిన టిడిపి నేత ముని రత్నం రెడ్డికి చంద్రగిరి నియోజక వర్గం నుంచి వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాష్ట్ర కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు, బిసి సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా మునిరత్నం రెడ్డికి అత్యంత సన్నిహితుడు, మిత్రుడు అయిన చిగురువాడ కు చెందిన టిడిపి నాయకులు శివాయాదవ్ శనివారం వారి నివాసంలో కలిసి సన్మానం చేసి, స్వీట్లు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని శివ యాదవ్ కోరారు.

విద్యతోనే కుల వివక్షకు విముక్తి: ఆర్డీవో భవాని శంకర్

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఉన్నత విద్యతోనే కుల వివక్షకు విముక్తి లభిస్తోందని నగరి ఆర్డీవో భవాని శంకర్ అన్నారు. శనివారం స్థానిక శ్రీలక్ష్మీనరసింహ జూనియర్ కళాశాల ఆవరణంలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు కుల వివక్షత, సైబర్ నేరాలపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో భవాని శంకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించినప్పుడే అంటరానితనాన్ని పూర్తిగా రూపుమాప వచ్చన్నారు. అదే విధంగా విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్, అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడుచుకోవాలన్నారు. అనంతరం చిత్తూరు డిఎస్పీ పద్మాలత మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి చట్టం కింద తప్పుడు కేసులు నమోదు చేయడం మానుకోవాలని, చట్టం యొక్క ప్రాముఖ్యతను పలచన చేసి, ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం నిజమైన బాధ్యతులకు న్యాయం చేసేలా ఆ సామాజిక వర్గాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీ.ఐడీ డీఎస్పీ వేణుగోపాల్(తిరుపతి), ఎస్డిపీవో సాయినాథ్, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఈడీ రాజ్యలక్ష్మి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎస్. మూర్తి, సీ.ఐ హనుమంతప్ప, తహసీల్దార్ నాగరాజు. ఎంపీడీవో చంద్రమౌళి ఎస్.ఐ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, డీటీ సస్వరూపారాణి, వీఆర్వో తేజ, వార్తన్న, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు

ఏఐటీయూసి పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తప్పవని ఏఐటియుసి నేతలు పిలుపునిచ్చారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ పర్మనెంట్ కార్మికుల సమావేశం ఎం విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో ఏఐటీయూసీ చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర మాట్లాడుతూ ఏ వర్గం కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్నా పోరాటాలు చేయక తప్పదు అన్నారు మున్సిపల్ పర్మినెంట్ పారిశుద్ధ్యం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ హెల్త్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు రమాదేవి, మణి, గోపీనాథ్, దామోదరంతో పాటు చిత్తూర్ మున్సిపల్ కార్పొరేషన్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, దొరస్వామి, చంద్ర, వెంకటేష్, రాజా, మురుగన్, వడివేలు, బాలమురుగన్, రాజ్యలక్ష్మి, అరుణ వరలక్ష్మి, రాణి, నరసమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్‌లో ఇంటింటి కొలతలు నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: గోసల కురుపల్లి కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ మన్యం భూముల్లో అక్రమంగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారిపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కొరడా ఝులిపించారు శనివారం ఈ మేరకు బస్టాండు నేతాజీ నగర్‌లో ఇంటింటికి వెళ్లి కొలతలు తీసుకున్నారు. బస్టాండ్‌లోని 59 దుకాణాలు నేతాజీ నగర్‌లోని 56 గృహాలకు కొలతలు నిర్వహించినట్లు పుంగనూరు గ్రూప్ టెంపుల్స్ ఈవో కమలాకర్ తెలిపారు. ఈ కొలతలను ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు ఆయన వివరించారు. దీంతో నేతాజీ నగర్ బస్‌స్టాండ్ దుకాణ దారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి ఏ సమయానికి ఏమి జరుగుతుందో అన్న ఆందోళన వారిలో నెలకొని ఉంది దేవస్థానం భూములు ఆక్రమిస్తే దశాబ్దాలు అయినప్పటికీ చర్యలు తప్పవని దేవస్థానం అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శశిధర్ భాస్కర్ రెడ్డి సిబ్బంది హరి మోహన్ రెడ్డి గిరి రామకృష్ణ సహదేవ రెడ్డి వీఆర్వో విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామినేడులో కాపర్ వైరు, బోరు మోటారు చోరీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ దామినేడులో సుమారు లక్ష రూపాయల విలువైన వ్యవసాయ బోరు మోటారు, కాపర్ వైరుని దొంగలు చోరీ చేశారు. బాధిత రైతు పి.సుబ్రహ్మణ్యం రెడ్డి నాలుగు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు పొలం దగ్గరకు వెళ్ళలేదు. శనివారం ఉదయం వెళ్లి చూడగా బోరుకు సంబంధించిన పి.వి.సి పైపులను కట్ చేసి విలువైన బోరు మోటారు, వైరు దొంగిలించడంతో దిక్కుతోచని స్థితిలో తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలు ఇది వరకు కూడా పలుమార్లు వైర్లు దొంగలించినట్లు తెలుపుతూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మీడియా తో బోరున విలపిస్తూ న్యాయం చేయాలని ఆవేదన చెందారు. ఇప్పటికైనా పోలీసులు నిఘా పెట్టి కాపర్ వైరు దొంగతనాలు అరికట్టాలని స్థానికులు పలువురు రైతులు కోరుతున్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం గ్రంథాలయ ఉద్యమం లో పాల్గొన్న ప్రముఖు లైన వెంకట రమణయ్య గాడి చెర్ల హరి సర్వోన్నతమరావు పాతూరి నాగభూషణ మరియు గ్రంథాలయ శాఖ గ్రంథాలయ ప్రముఖులు ఎస్ఆర్ రంగనాథం మొదలియా వారిని స్మరిస్తూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి విద్యార్థులు పాఠకులు గ్రంథాలయ సభ్యులు రిటైర్డ్ ఉద్యోగులు హాజరైనారు గ్రంథాలయ అధికారి కె.మీనా కుమారి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారులు ఆనాటి కృషి నేడు సమాజంలో గ్రంథాలయ అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు తమ జ్ఞాన సమ ప్రార్జనకు గ్రంథాలయను సంపూర్ణగా వినియోగించు కోవాలని తమ బంగారు భవిష్యత్తును గ్రంథాలయం పాత్రం ద్వారానే సాధించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఎం.సుజాత తదితరులు పాల్గొన్నారు.

కాలువపై నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని పెన్నేపల్లి గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 100-1 లో 35 సెంట్లు కాలువ పరంబోకి భూమి ఉంది. 50 లింకుల వెడల్పుతో పేన్నేపల్లి చెరువు నుండి పంట పొలాలకు నీరు వెళ్లి ఈ కాలువ మధ్యలో ఎన్ హెచ్ హైవే వారు కరెంట్ పోల్ నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ పోల్ నిర్మాణం జరిగితే రైతులకు ఆ కాలువ పూడిపోయి నీరు పోయే అవకాశం లేనందున రైతులు అడ్డుకున్నారు. రోడ్డు మార్గం కూడా ఉండదు అని రైతులు నేషనల్ హైవే వాళ్ళని అడ్డుకున్నారు. సంబంధిత అధికారులకు విషయం తెలియజేసినప్పటికీ న్యాయం జరగకపోవ దంతో రైతులు కోర్టును ఆశ్రయించారు, ఈ విషయం కోర్టులో ఉన్నప్పటికీ శనివారం ఎన్హెచ్ హైవే వారు పనులు ప్రారంభించ దంతో రైతుల అడ్డుకున్నారు, విషయం తెలుసుకున్న పెళ్లకూరు తాసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, గతంలో ఉన్న మహేష్ సంఘటనా స్థలం చేరుకుని తాత్కాలికంగా పనులను నిలుపుదల చేయించారు, ఇరిగేషన్ మహేష్ ఎన్ఓసి ఇచ్చినట్టు సమాచారం, కోర్టు తీర్పు వచ్చేవరకు రైతులు వెయిట్ చేయమనడంతో విచారించి రైతులకు న్యాయం చేస్తామని ఎంఆర్ఓ హామీ ఇచ్చారు.

ఘనంగా సిద్ధార్థ కళాశాలలో ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరులోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల లో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మొదటి, ద్వితీయ సంవత్సరం బీ టెక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జూనియర్‌లు, సీనియర్లతో సోదర భావంతో మెలగాలని,తద్వారా బీ టెక్ విద్యను విజయవంతంగా ముగించాలని సూచించారు. అనంతరం సిస్టెక్ ప్రిన్సిపాల్ జనార్ధన్ రాజు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించి తోడ్పాటు అందించాలని, కలిసి మెలిసి ఉండాలని, జూనియర్లకు సీనియర్లు ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ రమేష్, గుణ, ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ గోపీనాథ్, హెచ్ఓడిలు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నారా రామమూర్తి నాయుడు మృతికి సంతాపం

విశాలాంధ్ర-చిల్లకూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామమూర్తి నాయుడు అకస్మిక మరణం పట్ల స్థానిక శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు ఉచ్చూరు వెంకటేశ్వర రెడ్డి తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ శాసన సభ్యులుగా రామమూర్తి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆత్మ కు భగవంతుడు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.

ముక్కంటి సేవలో శృంగేరి పీఠం ఉత్తరాధికారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం శృంగేరి పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతీ తీర్థ స్వామి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఈయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభం స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో విధుశేఖర భారతీ తీర్థ స్వామిని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దంపతులు విధుశేఖర భారతీ తీర్థ స్వామి వద్ద ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మౌలిక వసతులకు నిధులు మంజూరు చేస్తా

- ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మహాత్మగాంధీ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎంపీ నిధులను మంజూరు చేస్తానని తిరుపతి ఎంపీ గురుమూర్తి హామీ ఇచ్చారు. బాలుర గురుకుల పాఠశాలలో జ్వరాల తీవ్రతతో 56 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు అన్న విషయం తెలుసుకున్న ఎంపీ గురుమూర్తి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూక తోటి రాజేష్తో కలిసి శనివారం గురుకుల పాఠశాల చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పాఠశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులు చదువుకొనేందుకు ఆరోగ్యకర వాతావరణం కల్పించాలని ఆయన కోరారు. అనంతరం వసతిగృహంలోని భోజనశాలను ఎంపీ పరిశీలించారు. వంటశాలలో నాసి రకం కూరగాయలు ఉపయోగిస్తుండడం గమనించి హాస్టల్ వార్డెన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులకి మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ కి సూచించారు. హాస్టల్లో నాశిరకం కూరగాయలు వినియోగించడంపై జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి ఇకపై అలా జరగకుండా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతిమసుశీల కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,బెల్ట్ రమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఔరా ... ఇదేమి ఘోరం - శిలాఫలకం ధ్వంసం

- కార్యాలయాలకు భద్రత కరువు

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ :- ఔరా ఇదేమి ఘోరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముఖ ద్వారం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పలువురు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముఖ ద్వారం ఎదుట పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆధునీకృతి భవనం ప్రారంభోత్సవ శిలాఫలకం 15వ ఆర్థిక సంఘం నిధులు అంచిన 50 లక్షల రూపాయల వ్యయంతో 1-12-22 సంవత్సరంలో గత ప్రభుత్వ ఎమ్మెల్యే ఆదిమూ లం శాసన సభ్యుడిగా శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ 15వ ఆర్థిక సంఘం నిధుల తో కార్యాలయం ముందు భాగంలో సిమెంట్ రోడ్డు, పలు నిర్మాణం పనులు చేప ట్టారు. గత ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి పనులు ఓర్వలేక కొంతమంది రాజకీయ దురుద్దేశంతో కావాలనే ఇలాంటి పనులకు ఒడిగట్టారని ప్రజానీకం విమర్శిస్తున్నారు. రాత్రి వేళలో గుర్తుతెలియని వ్యక్తులు లేక ఆకతాయి వ్యక్తులు మద్యం సేవించి రాత్రి సమయంలో శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. కూటమి ప్రభుత్వ ఏర్పడడంతో అరాచకం ప్రారంభమైనట్లు స్పష్టమవుతుందన్న పలువురు పెదవి విరుస్తున్నారు. ఇది రాజకీయ దురుద్దేశంతో జరిగిందా... రాజకీయ కుట్ర చోటు చేసుకున్నదా... అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది ఉన్నప్పటికీ ఇది ఎలా సాధ్యమని అనేక అనుమానాలు ఉన్నాయి. సిబ్బందికి తెలిసి జరిగిందా తెలియక జరిగిందా... ఆగతాయిల వల్ల అన్ని పార్టీలకు నాయకులకు చెడ్డ పేరు వస్తుందని శిలాఫలకం ధ్వంసం చేయడం సరికాదని పలువు ప్రజాప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ప్రభుత్వ బాధ్యతని ప్రజలు అంటున్నారు. దీనిపై ఇంచార్జి ఎంపీడీవో త్రివిక్రమరావుని వివరాలు అడుగుగా జరిగిన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. జరిగే సంఘటనపై పలు అనుమానాలు ఉన్నాయి.

ఇళ్ల స్థలాల సాధనకు సిపిఐ పోరాటం

కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీని నెరవేర్చాలి : 18న ఇళ్లులేని లబ్ధిదారులు సచివాలయాల వద్దకు తరలిరావాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ చేపట్టిన పోరాట కార్యక్రమానికి లబ్ధిదారులు ముందుకు రావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు పిలుపు ఇచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు ఓటేరు లో ఇల్లులేని లబ్ధిదారులతో ఇంటి స్థలాలకోసం అర్జీలు రాయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎ.రామానాయుడు మాట్లాడు తూ ఇళ్ల స్థలాల లబ్ధిదారుల్లో 90శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారని చెప్పారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక్క సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణా నికి లక్షా ఎనభైవేలు మాత్రమే ఇచ్చిందన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లే అవుట్లు అసం పూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతు న్నారని చెప్పారు. ఇసుక, ఇటుక, ఇనుము, కంకర ధరలు పెరిగిన కారణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలు కేటాయించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ నెల 18వ తేదిన ఇళ్ల లబ్ధిదారులతో సచివాలయాల్లో అర్జీ సమర్పించేలా బాధ్యులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన పేదల జాబితా రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులను భారీ ఎత్తున సమీకరించిన అన్ని సచివాలయాల్లో పెద్ద సంఖ్యలో అర్జీలు సమ ర్పించేలా సీపీఐ నాయకత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు. అర్జీలు రాయటం, వాటిని సచివాలయాల్లో సమర్పించేం దుకు అవసరమైన సహాయ సహకారాలు అందించే బాధ్యత పార్టీ పట్టణ, నగర నాయకత్వాలు తీసుకోవాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం కంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించని కారణంగా ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించలేదన్నారు. బ్యాంకు రుణాలు తీసుకున్న కారణంగా ఇంటిలోకి వెళ్లకుండానే బ్యాంకు యాజమాన్యం నుంచి రుణాలు చెల్లించాలంటూ లబ్ధిదారులకు డిమాండ్ నోటీసులు వస్తు న్నాయని చెప్పారు. గ్రామాల్లో కంటే పట్టణాల్లో ఇళ్లలేని పేదలు అధి క సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఇళ్లు, ఇంటి స్థలాల లబ్ధిదారులను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురా వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వ నాథ్, నగర కార్యవర్గ సభ్యులు పద్మనాభరెడ్డి,కే నా రాజ,రామ క్రిష్ణ, గోవిం దుస్వామి ,రామచంద్ర,విజయ, అలివేలు అర్జీదారులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకన్నను దర్శించుకున్న జస్టిస్ టి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - చంద్రగిరి: కుటుంబ సమేతంగా హైకోర్టు ఆఫ్ తెలంగాణ చీఫ్ జస్టిస్ టి.వినోద్ కుమార్ శ్రీనివాస మంగాపురం లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కళ్యాణోత్సవం సేవ లో పాల్గొన్నారు. ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో యమ్ గోపీనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్ బాబు, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనం బట్టు ధన శేఖర్, టెంపుల్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించి దర్శనం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు పార్థసారథి స్వామి మరియు టెంపుల్ జమేదార్ కుప్పుస్వామి మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆ జాతీయ రహదారి ప్రయాణమంటే నరకమే

- మండల పరిధిలో జాతీయ రహదారి అధికారుల తీరు ప్రయాణికులకు శాపం

- ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలానికి వెళ్లాలంటే ఈ మార్గంగమే దిక్కు

- తరచూ రోడ్డు ప్రమాదాలు - ప్రాణాలు కోల్పోతున్న ప్రయాణికులు

విశాలాంధ్ర - గుడిపాల : మండలంలోని చిత్తూరు వేలురు జాతీయ రహదారి ఎం.సి.ఆర్ క్రాస్ నుండి గొల్లమడుగు వరకు గల జాతీయ రహదారి భారీ గుంతల మయంగా దర్శనమిస్తూ ప్రయాణికులకు వాహన చోదకులకు యమపాషాలుగా మారింది, ఈ రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతి, ప్రముఖ పుణ్యక్షేత్రం అటువంటి అరుణాచలానికి, గోల్డెన్ టెంపుల్ కి ఈ మార్గంగమే దిక్కు, మరి అనునిత్యం వేలాది వాహనాలు ఈ మార్గం గుండా వెళుతూ ఉంటాయి, ఇక ప్రమాదాలైన ఇతర ఎమర్జెన్సీ అయినా గుర్తుకొచ్చేది వేలూరు నందు సి.ఎం.సి వైద్య సేవలు ఈ మార్గం గుండానే వెళ్లి పొందాల్సి ఉంటాది, ఈ మార్గంలో వెళ్లే గుంతలు కారణంగా అటు నుంచి అటే అని ప్రాణాలు కోల్పోతున్న వారెం దరో, కాస్త దూరమైన రాణి పేట సిఎంసి క్యాంపస్ ఆసుపత్రికి వెళ్లాం అన్నా బొమ్మసముద్రం నందు రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా గత ఆరు నెలలుగా వాహన మళ్లింపు పక్క గ్రామాల వైపు చేయడంతో పరిస్థితి మరింత ధ్యానంగా తయారైంది అంబులెన్స్ సర్వీసులు ఇతర వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారి దుస్థితి చిన్న చిన్న ఆర్ అండ్ బి రోడ్ల కంటే దుర్భరంగా మారింది, మరి వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుంది, రోడ్లపై గుంతలు కోతలతో ఆ రహదారిలో ప్రయాణిం చాలంటేనే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు అంతేకాకుండా రహదారి పుణ్యామా అంటూ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయి, అంతేకాకుండా పాత రహదారులు మరమ్మతులకు నోచుకోపోగా కొత్తగా జరుగుతున్న రహదారి పనులు మరింత నత్తనడకన సాగుతున్నాయి, ఇంత దీన పరిస్థితికి రహదారులు చేరుకున్నప్పటికీ సంబంధించిన అధికారులు నాయకులు తీరు ప్రయాణికుల ప్రాణాలు కోల్పోతే మాకేంటి గాయాల పాలైతే మాకేంటి అనే లెక్కలో ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి భవిష్యత్తు ప్రమాదాల నివారణ కోసం రహదారిని మరమ్మతులు చేయాలని వాహన చోధకులు పలువురు కోరుకుంటున్నారు.